RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 304 పేజీలు : 6 వెల: రూ : 2 ఆదివారం , 24 - మార్చి 2024

# రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..



వాస్తవ తెలంగాణ న్యూస్ : విద్యుత్ శాఖలో నియామకాలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శాఖలో కారుణ్య నియామకాలను రద్దు చేస్తూ గత ప్రభుత్వం ఏప్రిల్ 29, 2020న ఉత్తర్వులు వెలువరించింది. తాజాగా ఆ ఉత్తర్వులను కాంగ్రెస్ సర్కార్ ఉపసహరించుకుంది. దీంతో ఈ శాఖలో కారుణ్య నియామకాలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన యూనిఫాం పాలసీపై ఫోకస్ పెట్టాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో కారుణ్య నియామకం కోసం అర్జీ పెట్టుకున్నవారికి.. మరో విడుత అప్లికేషన్ ఫార్మాట్‌ను రెడీ చేయాలని సూచించారు. మరోసారి దరఖాస్తు పెట్టుకునేందుకు వారికి చాన్స్ ఇవ్వనున్నారు. చనిపోయిన విద్యుత్ ఉద్యోగల జీవిత భాగస్వాములు/పిల్లలకి మాత్రమే కాకుండా విధి నిర్వహణకు శారీరకంగా స్థోమత లేని ఎంప్లాయిస్ విషయంలోనూ కారుణ్య నియామకాలు చేపట్టాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఆయా కుటుంబాలకు భారీ ఊరట దక్కనుంది.పు-రపాలికలు, పంచాయతీ రాజ్, స్థానిక సంస్థల్లో లేదా ఏదేని గవర్నమెంట్ శాఖల్లో పనిచేస్తూ చనిపోయిన, లేదా ఏదైనా కారణంతో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగి భాగస్వామి లేదా పిల్లల్లో ఒకరికి జాబ్ కల్పించడమే కారుణ్య నియామకం. ఉద్యోగి మృతితో మానసిక కుంగుబాటుతో పాటు జీతం రాక వారి ఫ్యామిలీలు ఆర్థిక ఇక్కట్లు పడుతున్నాయి. అందుకే వారి కోసం మానవతా దృక్పథంలో ఆలోచించి కారణ్య నియామకాలు చేపడుతూ ఉంటారు.

# వారికి జగన్ సర్కార్ గుడ్ న్యూస్



వాస్తవ తెలంగాణ న్యూస్ : జగన్ సర్కార్ ట్రాన్స్‌జెండర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. సమాజంలో వారు గౌరవప్రదమైన జీవనం గడిపే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వీరికి కూడా వర్తింపజేస్తున్నట్లు వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం చొరవ మేరకు ఉపాధిహామీ పథకాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా అమలు చేయనుంది ఏపీ సర్కార్. దీంతో వారికి జాబ్ కార్డులు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఈ మేరకు మార్చి 15న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉపాధి హామి పనులు చేసేందుకు వచ్చే ఒక్కో ట్రాన్స్‌జెండర్‌ను ఒక్కో వ్యక్తిని ఒక్కో ఫ్యామిలీగా గుర్తించి జాబ్ కార్డులు ఇవ్వనున్నారు. అలాగే ఒకే పంచాయతీ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువమంది ట్రాన్స్ జెండర్లు%ొా% పనుల కోసం ముందుకొస్తే వారిని శ్రమశక్తి సంఘాలుగా గుర్తిస్తామని అధికారులు వెల్లడించారు. సమాజంలో తమపై వివక్ష కొనసాగుతోందని, పని దొరక్క ఇబ్బందులు పడుతున్నామని.. తమకు ప్రభుత్వమే ఆసరాగా ఉండాలంటూ గతకొంతకాలంగా ట్రాన్స్‌జెండర్లు కేంద్ర ప్రభుత్వానికి తమ సమస్యలు విన్నవించుకుంటున్నారు. దీంతో కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిక మంత్రిత్వశాఖ.. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఉపాధిహామీ పథకాన్ని వర్తింప చేయాలని సూచించింది. దీంతో ఏపీ సర్కార్ కూడా సానుకూలంగా స్పందించి.. ట్రాన్స్‌జెండర్లకు జాబ్ కార్డులు ఇచ్చేందుకు కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వం పంపిన సర్క్యులర్ వివరాలు ఇలా ఉన్నాయి. ట్రాన్స్‌జెండర్‌ను కుటుంబంగా పరిగణించి జాబ్ కార్డు అందజేయాలి. దరఖాస్తు ఫామ్‌లో కూడా పురుషులు, స్త్రీలతో పాటు ట్రాన్స్‌జెండర్ కాలమ్ ఉంచాలి. ఒక పంచాయతీ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువమంది ట్రాన్స్‌జెండర్లు ఉంటే వారిని శ్రమశక్తి సంఘంగా గుర్తించాలి. పని చేసే ప్రదేశాల్లో వారిని తక్కువ చేసి మాట్లాడడం, వెకిలి చేష్టలు చేయడాన్ని నేరంగా పరిగణించాలి. ఇక ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి మండల, జిల్లా స్థాయిలో నోడల్ ఆఫీసర్లను నియమించాలని.. వారి ద్వారా పని ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఎదురయ్యే సమస్యలకు చరమగీతం పాడాలని ప్రభుత్వం సర్క్యులర్‌లో పేర్కొంది.

## లోక్‌సభ ఎన్నికల నోడల్ అధికారులకు రాచకొండ కమిషనర్ కీలక సూచనలు



వాస్తవ తెలంగాణ న్యూస్ : త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సమీక్షించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డ ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగాద తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏసీపీ నోడల్ అధికారిగా వ్యవహరించాల్సి ఉ ంటుందన్నారు సీపీ తరుణ్ జోషి. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పార్టీల బహిరంగ సమావేశాలు, ర్యాలీలకు అన్ని అనుమతులను జాగ్రత్తగా జారీ చేయాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రాచకొండ సీపీ అన్నారు. ఎన్నికల ర్యాలీలకు అనుమతించే విషయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సంబంధించి చట్టాలు, సెక్షన్ల మీద అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో శిక్షణా సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రాచకొండ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు రాచకొండ సీపీ. పార్టీల ఊరేగింపు, ప్రచారం వంటి కార్యక్రమాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిని, వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా ఉద్దేశ పూర్వక వ్యాఖ్యలు చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఎలక్షన్స్ సమయంలో సమస్యలను సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విష-యాలైనా ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తమ పరిధిలో ఉన్న పెండింగ్ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు మరియు పోక్సో కేసులను త్వరగా విచారించి దర్యాప్తు పూర్తి

## మాస్కో ఉగ్రదాడి ఘటనలో 115కు పెరిగిన మృతుల సంఖ్య.. 11 మంది అరెస్ట్



వాస్తవ తెలంగాణ న్యూస్ : రష్యా రాజధాని మాస్కోలో జరిగిన భారీ ఉగ్రదాడి ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 115కు పెరిగినట్లు క్రెమ్లిన్ అధికారులు తాజాగా ప్రకటించారు. సుమారు 140 మందికిపైగా గాయపడినట్లు తెలిపారు. మరోవైపు ఈ ఘనటలో ఇప్పటి వరకూ 11 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టైనవారిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం.శుక్రవారం రాత్రి ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ ఫిక్‌నిక్ సంగీత కార్యక్రమం జరుగుతున్న క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఐఎస్‌ఐఎస్ ప్రకటించింది. తొలుత కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్నవారిపై కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. మ్యూజిక్ షో ముగియడంతో బయటకు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా కాల్పులు జరిపారు. అయితే ఏం జరుగుతుందో తెలియక అక్కన్నవారు సీట్ల మధ్య దాక్కున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హాలులో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.నెలక్రితమే హెచ్చరించామన్న అమెరికా.ఈ ఉగ్రదాడి ఘటనపై అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే రష్యాను హెచ్చరించినట్లుతెలిపింది. మాస్కోలో ఉగ్ర ఘటనపై వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి అడ్రియెన్నీ వాట్సన్ మాట్లాడుతూ.. మాస్కోలో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు చెప్పారు. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కువగా గుడిగూడే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులకు అందించినట్లు తెలిపారు. ఏదైనా నిఘా సమాచారం అందిన వెంటనే అమెరికా ఆయా దేశాలను అలర్ట్ చేస్తుందని ఈ సందర్భంగా వాట్సన్ పేర్కొన్నారు.

# హైలైట్స్

## టీడీపీలో కష్టపడిన వారికి సీట్లు ఇవ్వలేకపోయాం..



**మనసులో మాట బయటపెట్టిన చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ఎన్డీయే పార్టీలు ముందుకెళ్తున్నాయి.తెలుగుదేశం-జనసేన-బీజేపీలు ఇప్పటికే సీట్ల కేటాయింపు,అభ్యర్థుల ఎంపిక దాదాపు చివరి దశకు చేరుకుంది. తెలుగుదేశం పార్టీకి కేటాయించిన 144 అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికే 139 మంది అభ్యర్థులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఇక పార్లమెంట్ సీట్లలో కూడా మొత్తం 17 స్థానాలకు గాను 13 మంది అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తయింది..ఇక జనసేనలో మొత్తం 21 అసెంబ్లీ స్థానాలకు గాను 16 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన పూర్తయింది. రెండు పార్లమెంట్ స్థానాలపైనా స్పష్టత వచ్చింది. బీజేపీ మాత్రం ఇంకా అభ్యర్థుల ప్రకటన చేయలేదు%ొా%అయితే మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో ఎలా వెళ్లాలనే దానిపై దృష్టి పెట్టాయి. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల నియమావళి అమలు, నామినేషన్ల సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ వర్క్ షాప్ లో ఇప్పటి వరకూ ప్రకటించిన స్థానాల అభ్యర్థులతో పాటు మిగిలిన స్థానాల ఇంచార్జిలు,ఆయా నియోజకవర్గాల పరిశీలకులు హాజరయ్యారు..టీడీపీ నుంచి ఆ పార్టీ అధినేత చంద్రబాబు వర్క్ షాప్ లో పాల్గొని అభ్యర్థులకు దిశానిర్ధేశం చేసారు%ొా%జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ తో పాటు కందుల దుర్గేష్ హాజరయ్యారు..బీజేపీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ శ్రీపాద సత్యనారాయణ,పాతూరి నాగభూషణం హాజరయ్యారు..క్షేత్ర స్థాయిలో మూడు పార్టీలు కలిసి సమన్వయం చేసుకోవడంతో పాటు ఎక్కడా విబేధాలు లేకుండా చూసుకోవాలని అభ్యర్థులకు చంద్రబాబు దిశానిర్ధేశం చేసారు%ొా%వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కు కేంద్రంలో 400 సీట్లు,ఏపీలో 160 అసెంబ్లీ స్థానాలు,25 లోక్ సభ స్థానాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు తెలిపారు.టీడీపీలో కష్టపడిన వారికి సీట్లు ఇవ్వలేకపోయాం: చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు వర్క్ షాప్‌లో పొత్తుల అంశంపై పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు చంద్రబాబు. పొత్తులు ఎందుకు పెట్టుకోవాల్సి వచ్చిందనే దానిపై అభ్యర్థులకు వివరించారు. గతంలోనూ అనేకసార్లు పొత్తులు పెట్టుకున్నామన్న చంద్రబాబు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే ఈసారి జనసేన, బీజేపీతో పొత్తులో భాగంగా పార్టీ కోసం కష్టపడిన వారికి సీట్లు ఇవ్వలేకపోయామని చెప్పారు.టీడీపీ వదులుకున్న 31 స్థానాల్లో అభ్యర్థులు పార్టీ కోసం కష్టపడిన వారేనని, అలాగే జనసేనలో గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికి కూడా ఈసారి సీట్లు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని చెప్పారు.

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం..



**అగ్గికి ఆహుతైన కారు**

వాస్తవ తెలంగాణ న్యూస్ : అర్ధరాత్రి ఉప్పల్ స్టేడియం వద్ద ఓ కారు ప్రమాదానికి గురైంది. సికింద్రాబాద్ నుంచి ఉప్పల్ వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతి వేగంగా వచ్చిన కారు రోడ్డు డివైడర్ ను ఢీ కొట్టింది. దీంతో ఉన్న పళంగా మంటలు వ్యాపించాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ఈ కారు ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కార్ స్పీడ్ కంట్రోల్ చేయలేక పోవడంతోనే డివైడర్ను తాకి ఆ పక్కన ఉన్న కరెంటు పోల్ ని బలంగా గుద్దినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెల్లరేగి కారు పూర్తిగా కాలి బూడిదైంది. తెలంగాణ రిజిస్ట్రేషన్ తో ఉన్న కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రమాద జరిగిన వెంటనే బయటకు దూకేయడంతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఉప్పల్ పోలీసులు ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం దర్యాప్తు చేపట్టినట్లు చెబుతున్నారు పోలీసులు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది రంజాన్ పర్వదినం





**-ఇఫ్తార్ విందు లో పాల్గొన్న మాజీ మంత్రి మహ్మమద్ అలీ ,ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ యం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి**

ఉప్పల్, మార్చి 23( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు బద్రుద్దీన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ డివిజన్ స్వాగత్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహ్మమద్ అలీ ,ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి యం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి ప్రత్యేకంగా రంజాన్ పర్వదినం నిలుస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు వారు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రభుదాస్ ,సాయి జెన్ శేఖర్ ముస్లిం మత పెద్దలు

# సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గా తాడూరి గగన్ కుమార్ నియామకం



ఉప్పల్, మార్చి 23( వాస్తవ తెలంగాణ ): సమాచార హక్కు చట్టం కార్యకర్త తాడూరి గగన్ కుమార్ కు సమాచార హక్కు సాధన సమితి తెలంగాణ రాష్ట్ర మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గాదెపాక మధుకుమార్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం నుండి సమాచారాన్ని పొందడం భారతీయ పౌరుల ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు, గత ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా తీసుకువెళ్లాయని గుర్తుచేస్తూ, 2005 సంవత్సరంలో అప్పటి కేంద్ర యూపీఏ ప్రభుత్వం హయాంలో ఎందరో మేధావుల కృషి ఫలితంగా ఈ చట్టం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని గుర్తుకు చేస్తూ, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టానికి పూర్వ వైభవం తీసుకురావాలని అందులో భాగంగా రాష్ట్ర సమాచార కమిషన్ లో పూర్తిస్థాయి కమిషనర్లను నియమిస్తూ ప్రతిష్టమైన/బలమైన కమిషన్ను ఏర్పాటు చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించే ప్రతి సమాచారం సమాజ హితం కోసం ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు అందులో భాగంగా తన వంతుగా సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను చట్టం ద్వారా వెలుగులోకి తీసుకొస్తూ సమాజానికి మేలయ్యే విధంగా ముందుకు సాగడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పెరిక అభిలాష్, నవీన్, ప్రవీణ్ జ్ఞానమాల టీం నర్సింహ్మా చారి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్:పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, మార్చి 23( వాస్తవ తెలంగాణ ): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, ఏఎస్ రావు నగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటున్నారు.

# టిడిపి ఆలూరు అభ్యర్థిగా వీరభద్ర గౌడుకు టికెట్ ఇస్తే గెలిపించి తీరుతాం

**రాష్ట్ర వీరశైవ సాధికార కమిటీ సభ్యులు.**







ఆలూరు మార్చి 23 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు టిడిపి టికెట్ ను వీరభద్ర గౌడ్ కు కేటాయించాలని వీరశైవ ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ మరియు రాష్ట్ర వీరశైవ సాధికార కమిటీ నాయకులు కర్నూలు లో వీరశైవ ఐక్యవేదిక కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఆలూరు అసెంబ్లీ టికెట్ వీరభద్ర గౌడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏకైక నాయకుడు వీరశైవ సమాజంలో ఉన్నటువంటి వీరభద్ర గౌడ్ కు ఆలూరు టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వీర శైవులు 13 లక్షల ఓటర్లు ఉన్నారని అలాగే కర్నూలు పార్లమెంటులో 1,70,000 వరకు ఓటర్లు ఉన్నారని అందులో ఆలూరు నియోజవర్గం లో దాదాపు 32 వేలు పైగా ఓటర్లు ఉన్నారన్నారు. కావున వీరభద్ర గౌడ్ కు టికెట్ కేటాయిస్తే ఈ ప్రభావం రాష్ట్రమంతా తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. కాబట్టి ఒక వీరశైవునికైనా టికెట్ కేటాయించాలని వారు చంద్రబాబు నాయుడు ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ సాధికార కమిటీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎస్వీ శివరాజు , వీరశైవ ఐక్య వేదిక అధ్యక్షులు ఏజీ మల్లికార్జున ప్ప , ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖరప్ప, ఉపాధ్యక్షులు శెట్టి వీరశేఖరప్ప , సహాయ కార్యదర్శి కే శంకరయ్య మరియు రాష్ట్ర సాధికార సమితి కర్నూలు జిల్లా కన్వీనర్ సమాధి కుమార్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు లో పరమేశ్వర్ రెడ్డి





మౌలాలి, మార్చి 23( వాస్తవ తెలంగాణ ): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొన హెఛ్ .బి .కాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీ లో ని 786 ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి ఇక్బాల్ ఇచ్చిన ఈఫ్తార్ విందు లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,సీతారాం రెడ్డి ,అమినోస్ భాయ్ ,అస్ఫాక్ భాయ్ ,పర్వేజ్ భాయ్ జలగం వెంకటేష్ ,అంజయ్య ,శ్రవణ్ గౌడ్ ,శ్రీనివాస్ ముదిరాజ్ ,భూపాల్ రెడ్డి ,ఉదయ్ ,గోపాల్ ,బల్ రెడ్డి ,ప్రభు గౌడ్ జెమిని ,సంజీవ్ రెడ్డి ,హర్షవర్ధన్ రెడ్డి ,నాగరాజ్ ,తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-విద్యుత్ శాఖ ఏఈ బి కిరణ్ కుమార్**



ఉప్పల్, మార్చి 23 ( వాస్తవ తెలంగాణ ):శాఖ పరమైన మరమత్తుల కారణంగా ఈనెల 24వ తేదీ ఆదివారం ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఆపరేషన్ వి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.11 కె.వి మెట్రో ఫీడర్, శ్రీకృష్ణ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజాతంత్ర ప్రెస్, లక్ష్మీనారాయణ కాలనీ శ్రీకృష్ణ ఫార్మా, డి ఎస్ ఎల్ మాల్ లైన్, ఆల్కహాల్ మెటల్స్, శ్రీ సాయి గ్రాఫిక్స్ , దోసి ఫుడ్స్ మహేంద్ర షోరూం తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. అలాగే11 కె.వి హైదరాబాద్ సెక్యూరిటీ సర్వీసెస్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2. 30 నిమిషాల నుండి సాయంత్రం5. 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కిరణ్ కుమార్ తెలిపారు. ఫీడర్ పరిధిలోని అను ప్రింటర్స్ హైదరాబాద్ సెక్యూరిటీ సర్వీసెస్ మధు ఫుడ్స్ నందవి ఫుడ్స్, రిఖాన్ ఫార్మ, నుశ్రీత్ మెటల్స్ తో పాటు ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు పారిశ్రామికవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సర్ మౌంట్ స్కూల్లో సైన్స్ విజ్ఞాన వేదిక





ఉప్పల్, మార్చి 23( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ గణేష్ నగర్ లోని సర్ మౌంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ విజ్ఞాన వేదిక ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.పిల్లలు చేసిన సైన్స్ ప్రాజెక్టు ప్రతి ఒక్కరిని ఆలోచించేలా విధంగా ఉన్నాయి. పిల్లలు చేసిన ప్రాజెక్టులలో ముఖ్యంగా మనిషి గుండె పనితీరు, డయాలసిస్, వ్యర్థ పదార్థాల ద్వారా విద్యుత్ తయారు, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ఎలా, పర్యావరణాన్ని రక్షించుకోవడం ఎలా, వ్యవసాయ ఉత్పత్తుల్లో పెస్టిసైడ్స్ వాడకుండా తగ్గించడం ఎలా, నిజజీవితంలో జరుగుతూ సైన్స్ కి సంబంధించిన ప్రతి ఒక్క ప్రాజెక్టు ద్వారా ఆలోచించే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఐసీటీ సైంటిస్ట్ రమేష్ పిల్లలు చేసిన ప్రాజెక్టులు వాళ్ళు వివరించే విధానం చూసి హర్షం వ్యక్తం చేశారు. చిన్నప్పటినుంచి సైన్స్ పైన అవగాహన కల్పించి ఇలాంటి విషయాలను పిల్లల ద్వారా ప్రాజెక్టుల రూపంలో తెలియచేస్తూ సైన్స్ ని నిజ జీవితంలో అన్వయించుకొని ప్రతి ఒక్కరు సైంటిస్ట్ కావాలని ఆయన తెలిపారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మనిషిని చీకటి నుండి వెలుగులోకి తీసుకొచ్చింది సైన్స్ అన్నారు. సైన్స్ లేనిది మన జీవితం లేదు. పిల్లల ప్రాజెక్టు ద్వారా పదిమందిలో ఒక్కరు మార్పు స్వాగతించిన మాకు చాలా ఆనందమని అన్నారు. సైన్స్ విజ్ఞాన వేదిక తో పాటు, ఉప్పల్ సర్కిల్ లో మొట్టమొదటిగా 80 అంగుళాల( ఇంచెస్ ) డిజిటల్ ప్యానెల్ స్క్రీన్ ని ప్రారంభించిన ఏకైక స్కూల్ సర్ మౌంట్ అని అన్నారు. దీని ద్వారా పిల్లలకి 3డీ లైవ్ క్లాసెస్ అందుబాటులోకి తేవడం ద్వారా పిల్లలకు లైవ్ అనుభవాన్ని కలిగించవచ్చని ఈ విజ్ఞాన వేదిక తో పాటు, డిజిటల్ ప్యానెల్ ఓపెనింగ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు. సర్ మౌంట్ చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమం ఊహించిన స్థాయి కన్నా గొప్పగా ఉంటుందని మా పిల్లలు ఇంట్లో ఉండటం కన్నా స్కూల్ కి వెళ్లడానికి ఇష్టపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా ప్రెసిడెంట్ నాగరాజు , తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ రక్షణకై పోరాడుదాం

## పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా జరిగిన భగత్సింగ్ వర్ధంతి సభలో సిపిఐ మాల్ మాస్ లైన్ ప్రజాపంధా నేతల పిలుపు.




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శనివారం నాడు సిపిఐ మాల్ మాస్ లైన్ ప్రజాపంధా ఆధ్వర్యంలో గోదావరిఖని, ఎన్టీపీసీ , పెద్దంపేట్, అంతర్గాం, ఎగ్లాస్పూర్ గ్రామాలలో షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 93వ వర్ధంతి సభ జరిగింది ముందుగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం సిపిఐ మాల్ మాస్ లైన్ ప్రజాపంధా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఇఫ్టు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న హాజరై మాట్లాడుతూ నూనుగు మీసాల వయసులో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వదేశీ స్ఫూర్తితో పోరాడి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల స్ఫూర్తితో యువకులంతా మోడీ ఫాసిస్ట్ పాలనను వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరు భగత్ సింగ్ లు కావాలని పిలుపునిచ్చారు. మోడీ అధికార పీఠాన్ని కూల్చేందుకు దేశ యువకులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతూ దేశంలో అంతరాలు సృష్టిస్తున్న మోడీ పాలన వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటానికి కదిలి రావాలని పిలుపునిచ్చారు. సాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో మోడీ అనుసరిస్తున్న రైతాంగ విధానాలను నిరసిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతాంగానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ మాల్ మాస్ లైన్ ప్రజాపంధా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు ఆడెపు శంకర్ మార్త మాటేటి పోషం, కలువల రాయమల్లు, పులిపాక రాజేందర్, ఎర్రల సారయ్య , నీలం మదనమ్మ, సిహెచ్ ప్రమీల, గుండ్ల పోశం, గొట్టే లక్ష్మీనారాయణ అంజయ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరికొయ్యను ముద్దాడిన యువ కిషోరాలు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : దేశ స్వాతంత్ర్య పోరాటం వివిధ రూపాల్లో జరిగింది. మహాత్మా గాంధీ ఒక మార్గాన్ని ఎంచుకోగా, భగత్ సింగ్ మరో మార్గాన్ని ఎంచుకున్నారు. చరిత్ర పునరావృతం కాదు. కానీ ఘటనలను పోలిన ఘటనలు జరుగుతూ ఉంటా యి. ఆ విధంగా గత చరిత్రలో జరిగిన కొన్ని సంఘటనలు మరో రూపంలో ఇప్పుడు కూడా జరుగుతున్నాయా అనిపిస్తుంది. 1919లో మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు దశలో ఉండగా భారత దేశంలో స్వాతంత్ర్యోద్యమం కొత్త ఉత్సాహంతో ఉరకలు వేసింది. దానికి ముఖ్యమైన కారణం ఆ యుద్ధ కాలంలో సామ్రాజ్యవాదం బలహీనపడి నూతన సోషలిస్టు రాజ్యమైన సోవియట్ యూనియన్ అవతరించడం, దాని ప్రభావంతో దేశ దేశాలలో వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమాలు పుంజుకున్నాయి. దీనిని అదుపు చేయడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదం త్రిముఖ వ్యూహాన్ని అనుసరించింది. ఒకటి మాంటెగ్ ఛైమ్‌సు ఫోర్డ్ సంస్కరణల ద్వారా భారతీయుల స్వాతంత్ర్య అభిలాషను గుర్తించామన్న భావనను కల్పించి సంతప్తిపర్చడం. రెండు నిర్బంధ చర్యలతో ఉద్యమాన్ని అణచివేయడం. మూడు హిందూ– ముస్లిం ఘర్షణలు సష్టించి ప్రజల మధ్య చీలికలు పెట్టడం. భారతీయుల స్వాతంత్ర్యోద్యమ అభిలాషను అణచివేయడానికి మార్చి మొదటి వారంలో రౌలట్ చట్టం తీసుకు వచ్చింది. నిరసన తెలిపే హక్కు, ఊరేగింపులు, సభలు జరుపుకునే, సంఘాలు పెట్టుకునే హక్కు ఆఖరికి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కును సైతం ఈ చట్టం లాగేసుకుంది. పౌరుల కదలికలపై తీవ్రమైన ఆంక్షలు విధించింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో ప్రజలు ఏప్రిల్ 14న సభ జరుపుకోవడానికి జమ కూడారు. దీన్ని అదునుగా తీసుకుని నాటి పోలీసు అధికారి డయ్యర్ ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు సాగించాడు. ఈ కాల్పుల్లో 1200 మంది అసువులు బాశారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఇది రక్తాక్షరాలతో లిఖించిన అధ్యాయం. భారత దేశం భగ్గుమంది. 1921 –22లో దేశమంతా స్వాతంత్ర్యోద్యమ గాలులు వీచాయి. బ్రిటిష్ వారికి పన్నులు చెల్లించ నిరాకరించడం మొదలుకొని విదేశీ వస్తు బహిష్కరణ వరకు ఇది సాగింది. గాంధీ ఈ ఉద్యమాన్ని శాంతియుత సత్యాగ్రహ రూపంలో సాగించారు. అయితే 1922 ఫిబ్రవరిలో చౌరీచౌరాలో జరిగిన ఘటనను ఆసరా చేసుకుని గాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని ఉపసంహరించారు. జలియన్‌వాలాబాగ్ ఘటనతో చలించిపోయిన భగత్ సింగ్ తన 12వ ఏటనే ఆ స్థలాన్ని సందర్శించి పోరాట స్ఫూర్తిని పొందాడు. 14వ ఏట స్కూలును బహిష్కరించి బ్రిటిషువారిపై తిరుగుబాటు చేశాడు. 1923లో హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీలో సభ్యుడుగా చేరాడు. 1925లో మొదటిసారి అరెస్టు వారంటు వచ్చింది. 1926 నుంచి నౌజవాన్ భారత సభలో చురుకైన పాత్ర పోషించాడు. 1928లో సైమన్ గోబ్యాక్ ఉద్యమంలో లాలా లజపతిరాయ్‌పై లాఠీ ఝుళిపించి మరణానికి కారకుడైన శాండర్స్‌ను హత్య చేయడంతో భగత్‌సింగ్ రాజకీయ జీవితం బయట ప్రపంచానికి వెల్లడైంది. బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే ఉ రి కొయ్యను ముద్దాడారు భగత్. 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి నాటి బ్రిటిష్ పాలకులు భగత్ సింగ్‌తోపాటు విప్లవ యోధులు సుఖ్ దేవ్, రాజ్ గురులను హుస్సైన్‌వాలా జైల్లో ఉరి తీశారు. ఈ ముగ్గుర్ని ఉరి కొయ్యల ముందు వరుసగా నిలబెట్టగా.. వీరు ఏ మాత్రం అధైర్యపడకపోగా.. చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానించారు. భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడం కోసం భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగం చేసిన రోజును షహీదీ దివాస్‌గా జరుపుకొంటూ.. ఈ వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నాం.మార్చి 23 –అమర వీరుల స్మారక దినోత్సవం సందర్భంగా రిపోర్టర్ మిట్ట బాలయ్య

# స్కానింగ్ సెంటర్ల తనిఖీ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య ఆదేశాల ప్రకారం వింజమూరు,ఉదయగిరి ఉండేటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయుటకు చాకలికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె మురళీధర్ ను నియమించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు ఉదయగిరిలో ఉన్నటువంటి అనురాధ స్కానింగ్ సెంటర్, వేణు స్కానింగ్ సెంటర్, శ్రీవిద్య స్కానింగ్ సెంటర్ మరియు ప్రభుత్వ వైద్యశాల స్కానింగ్ సెంటర్ లను తనిఖీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలలో గర్భవతులకు స్కానింగ్ చేసిన పిదప లింగ నిర్ధారణ చేయడం నేరమని ఆ విధంగా చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రతి స్కానింగ్ సెంటర్ నందు తెలుగులో లింగ నిర్ధారణ చేయడం చట్ట విరుద్ధం ఆ విధంగా చేసిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని తెలుగులో బోర్డును ప్రదర్శించాలని, స్కానింగ్ చేసేటువంటి డాక్టర్ వివరాలు , స్కానింగ్ మిషన్ యొక్క వివరాలు, స్కానింగ్ కేంద్రం రిజిస్టరు మరియు రెన్యువల్ వివరాల సర్టిఫికెట్లు స్కానింగ్ తీసేటువంటి వైద్యాధికారుల యొక్క విద్యా అర్హతలు స్కానింగ్ వివరాల రిజిస్టర్ తదితర వివరాలు బోర్డుల రూపంలో ప్రదర్శించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విద్యాధికారి కలసపాటి.వెంకటసుబ్బయ్య ,చాకలికొండ ఆరోగ్య సహాయకులు

# రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు మద్దతు



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు సంపూర్ణ సహకారం అందిస్తానని 33వ డివిజన్లో నేతాజీ నగర్ కు చెందిన ఊసా అరుణ తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబీనాతో కలిసి నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు. గతంలో వైసీపీలోనే పని చేశానని అయితే తాను కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నానని, ప్రస్తుతం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితురాలనై వైసీపీలో పనిచేసేందుకు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపు కృషి చేసేందుకు తిరిగి వైసిపిలోకి రావడం జరిగిందని, తనను పార్టీలోకి ఆహ్వానించిన వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఊసా అరుణ పేర్కొన్నారు

# మృతురాలి కుటుంబం కి మేకపాటి పరామర్శ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరిలో మాజీ సర్పంచ్ గాజుల జాఫర్ సాహెబ్ కుమార్తె గత కొద్ది రోజులుగా అనారోగ్యం తో ఉండి మృతి చెందారు. శనివారం వారి కుటుంబం ని ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పరామర్శించి అన్ని విధాలుగా ఆ కుటుంబం కి తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయ సింహ రెడ్డి, ఉదయగిరి మండల పార్టీ అధ్యక్షులు జి. ఓబుల్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ సాహిత్య అకాడమి డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలె వినయ్ కుమార్ రెడ్డి నాయకులు జి శ్రీనివాసుల రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరు సిటీ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా కొనసాగుతున్న చేరికలు.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి విజయ సాయి రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ సుందర్ తో పాటు 150 మంది యువ కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి గారు, సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్,జిల్లాఅధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి ,కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ సుందర్ మాట్లాడుతూ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి ఈరోజు పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.జగన్ మోహన్ రెడ్డిగారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ.. కార్యక్రమాలు మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తాయని తెలిపారు.నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి గారిని, సిటీ అభ్యర్థి ఖలిల్ అహ్మద్ ను అత్యధిక మెజారిటీతోగెలిపించుకుంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి గారు మాట్లాడుతూ.ఇప్పుడు ప్రజల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభిస్తుందని అన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ సుందర్, వారి యువసేన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరిందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.కళ్యాణ్ సుందర్ లాంటి మంచి వ్యక్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి రావడం పార్టీ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శమనిపేర్కొన్నారు.నిత్యం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న తెలుగుదేశం పార్టీని ఎవరు నమ్మరని అన్నారు.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి విజయ డంకా మోగించడం ఖాయమని.. జగన్మోహన్ రెడ్డి గారు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు

# ఘనంగా మాజీ మంత్రి, నరసరావుపేట యమ్ పి అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ 44వ పుట్టినరోజు వేడుకలు.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మాజీ మంత్రి నరసరావుపేట యమ్ పి అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ 44వ పుట్టినరోజు వేడుకలను నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ వై సి పి కార్యాలయంలో వై సి పి నాయకులు కిన్నెర ప్రసాద్ నాయకత్వంలో నిర్వహించారు. ముందుగా బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసారు ఈ సందర్భంగా కిన్నెర ప్రసాద్ మాట్లాడుతూ మాజీ మంత్రి అనీల్ కుమార్ నెల్లూరు నగరాన్ని అభివృద్ధి పదంలో నడిపించారు అన్నారు. ఈ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు అని పూర్తికాని పనులను ఎన్నికల తరువాత నిర్వహిస్తామని అన్నారు ఇప్పటి వరకు అనీల్ కు ఎంతో అండగా ఉన్న నాయకులు ఈ ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డి, యమ్ ఎల్ ఏ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ కు ఈ డివిజన్ నుండి భారీ మెజారిటీ తేవలసిన బాధ్యత కార్యకర్తల పైన ఉందన్నారు. అలాగే తమ నాయకులు అనీల్ కుమార్ యాదవ్ భారీ మెజారిటీతో నరసరావుపేట యమ్ పి స్థానాన్ని కైవసం చేసుకోవడం తథ్యం అన్నారు. ఇంకా ఎన్నో పుట్టినరోజులు జరుకుని ప్రజా సేవలో ముందున్న అనీల్ కుమార్ ను అందరు ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తో పాటు వై సి పి నాయకులు ఈ డివిజన్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్షయవ్యాధి అంతం

**ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి**
**మందుల వాడకమే మార్గం**
**ప్రజా వైద్యులు డా. గోపినాథ్,డాక్టర్ శాంతి**






మర్రిపాడు.(ప్రభాకర్ మేకల //వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): మండల కేంద్రం మర్రిపాడులో శనివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మర్రిపాడు వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్,డాక్టర్ శాంతి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి గ్రామ ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన కల్పిస్తూ క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అంటూ టీబీని అంతంచేద్దాం, టీబీని సమాజం నుంచి తరిమేద్దాం అంటూ వైద్య సిబ్బంది ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజావైద్యులు డా. శాంతి మాట్లాడుతూ టీబీ ఒకరి నుంచి ఒకరికి సోకే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని దీనిపై అవగాహన లేకపోవడంతో ఇంట్లో ఒకరికి ఉంటే ఇంకొకరికి సోకే ప్రమాదం ఉందని . ఈ విషయం తెలియక వ్యాధి బారిన పడుతున్నవారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నదని తెలిపారు.ముఖ్యంగా ఈ వ్యాధికి గతంలో పూర్తిస్థాయిలో నయమయ్యేందుకు మందులు అందుబాటులో ఉండేవి కావు. కానీ ప్రస్తుతం అత్యంత సులువుగా వ్యాధి తీవ్రతను బట్టి తొమ్మిది నెలలు, సంవత్సర కాలం వైద్యంతో పూర్తిగా నయం అవుతోంది. ఈ క్షయ (టీబీ) వ్యాధి గతంలో నయంకాని వ్యాధిగా పరిగణించేవారు. కానీ ఇప్పుడు క్షయను ప్రాథమిక దశలోనే గుర్తిసే నివారణ అత్యంత సులువని, మందుల వాడడంలో నిర్లక్ష్యం వీడితేనే నివారణ సాధ్యమని వైద్యులు చెబుతున్నారు.డా గోపినాథ్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని మొదటి దశలో ఉదయం వ్యాధిగ్రస్తుడు ఉమ్మిన తెమడను పరీక్షించి నిర్ధారిస్తారు. ఎక్స్‌రే ద్వారా కూడా నిర్ధారించవచ్చు. కల్చర్ పరీక్ష ద్వారా క్షయ వ్యాధిని కచ్చితంగా నిర్ధారించవచ్చునని వైద్యులు చెబుతున్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన సీబీనాట్ అనే పరీక్ష ద్వారా రెండు గంటల్లో వ్యాధిని నిర్ధారించవచ్చు. సీబీనాట్ పరీక్షా విధానంలో తెమడ పరీక్ష కాకుండా మిగతా నమూనాలు అన్నింటిని తీసుకుని పరీక్ష చేస్తారు. తద్వారా సత్వర నిర్ధారణతోపాటు ఈ పరీక్ష ద్వారా ఎండీఆర్, టీబీగా నిర్ధారణ అయితే వెంటనే వైద్యాన్ని ప్రారంభించే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేసారు. కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు,ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు కొండారెడ్డి, జగన్, జావెద్, ఏఎన్ఎంలు, ఆశ వ ర్కర్లు, పాల్గొన్నారు.

# కాంతి హై స్కూల్ లో ఘనంగా హెూలీ సంబరాలు



ఆర్మూర్ మార్చ్ 23, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ పట్టణంలోని కాంతి హై స్కూల్ లో శనివారం హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ హెూలీ అనేది రంగుల పండగ అని మరియు చెడు పైన మంచి ఎప్పటికైనా విజయం సాధించి తీరుతుంది అని తెలియజెప్పే పండగ అని తెలిపారు. వివిధ సంస్కృతుల సమ్మేళనమైన మన భారత సంస్కృతిని మరియు సంప్రదాయాలను పిల్లలకు తెలియజేసే విధంగా అన్ని పండగలను జరుపుకుంటామని, అదే విధంగా హెూలీ కూడా జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ ఆటపాటలు మరియు నృత్యాలతో పిల్లలు ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిడ్డెంగుల శాఖ చైర్మన్

## రాయలసీమ శుభాకాంక్షలు తెలిపిన



కూసుమంచి వాస్తవ తెలంగాణ: రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సంస్థ నియమితులైన రాయల నాగేశ్వరరావు గారిని ఎర్రగడ్డ తండా గ్రామ సర్పంచి అను సూర్య శ్రీనివాస్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రాములు నాయక్ భీమా నాయక్ రెడ్డి నాయక్ బుచ్చా నాయక్ మల్సూర్ నాయక్ రవి నాయక్ రంగా నాయక్ బాలాజీ నాయక్ పాండు నాయక్ కలవడం జరిగింది

# కార్మిక అన్నలంతా అదరించండి ఎంపి గా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: కార్మికుల కష్టాలు తెలిసినవడను మీ అందరికి నెను ఒకడిని రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో తనను ఆదరించాలని ఎంపిగా గెలిపించాలని బీ.ఆర్.ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మికులను కోరారు. శనివారం



11 ఏ ఇంక్లైన్ లో కార్మికులను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సింగరేణి కార్మికునిగా పని చేశానని సింగరేణి కార్మికులు అంటే తనకు ఎంతో అభిమానం అని మీలో ఒకనిగా తనును ఆదరించి ఎంపీగా అవకాశం ఇవ్వాలన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం కార్మికుల శ్రేయస్సు కోసం అర్నిశలు పాటుపడతానని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మికుల బాధలు కష్టాలు నష్టాలను స్వయంగా చూశానని తనకు సింగరేణి కార్మికుల శ్రమ దోపిడీ ఏ విధంగా ఉంటుందో తెలుసు అని ఒక కార్మికునిగా మీలో ఒకనిగా మీ తమ్ముని వలె అన్న వలె కొడుకు వలే భావించి తనకు అవకాశం కల్పిస్తే సింగరేణి కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తానని ఢిల్లీ లెవెల్ లో సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ దిశగా వెళ్లకుండా కాపాడుకుంటానని కార్మికులకు హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికులు కొంతమంది అవకాశవాదులు వచ్చి ఏదో చెప్తారని వారిని నమ్మి మోసపోవద్దని ఒక ఇంటి బిడ్డగా తమకు అవకాశం కల్పించాలని కొప్పుల ఈశ్వర్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

## పటిష్టంగా ఎన్నికల మోడ్ ఆఫ్ కాండ క్ట అమలు ఆర్వో



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతిష్టంగా ఎన్నికల మూడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలు చేస్తున్నట్లు ఉదయగిరి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ సహాయక రిటర్నింగ్ అధికారి కే నెహ్రూ బాబులు తెలిపారు పట్నంలోని పాన్ బ్రోకర్స్ ఫంక్షన్ హాల్స్ ప్రభుత్వం మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎన్నికల సమ-యంలో అనుసరించాల్సిన పద్ధతులపై సూచనలు తెలియజేశారు

## నాపై తప్పుడు ఆరోపణలు రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నారు మల్లీ డి వెంకటేశ్వరరావు

కూసుమంచి వాస్తవ తెలంగాణ :నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గ్రామంలో అలజడు సృష్టిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని తమ సోలాభం కోసం తమ స్వలాభం కోసం నాపై ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారని బి ఆర్ ఎస్ నాయకుడు మల్లిడి వెంకటేశ్వ-రరావు తెలిపారు నేను రాజకీయంలో 32 సంవత్సరాల బట్టి ఉన్నానని చేగుమ్మ క్రాస్ రోడ్ నుండి గ్రామములో వెళ్ళు రోడ్డు వెడల్పులో భాగంగా నా పారి గోడ ముందుగా తొలగించి తర్వాత పీరీల సావిడి అడ్డంగా గ్రామములో ఉన్న బస్టాండు మరి కొంతమంది గ్రామస్తుల పారి గోడలు ఇల్లు కూడా తీసివేసినారని రోడ్డు విస్తరణలో భాగంగానే పోయానని ఇది గ్రామస్తుల సమక్షంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం జరిగిందని తెలిపారు చెరువులో వేసే పూర్ణ సొంత నిధులతో 35000 వేల రూపాయలు ఖర్చుపెట్టి బోరు వేయించుకున్నానని అది గ్రామపంచాయతీ బోర్ గా సృష్టించిన ఆరోపణ చేస్తున్నారని నా వలన తప్పు ఉంటే ఏ శిక్ష కైనా ఒప్పుకుంటానని తెలిపారు రాజకీయ కుట్రలో భాగంగా స్మశాన వాటిక కలుపుకున్నానని కొందరు ఆరోపిస్తున్నారు గత ప్రభుత్వాల్లో దాన్ని సర్వే చేసి ప్రభుత్వం వారే ఫినిషింగ్ చేపించారని చేనుకు పోవటానికి దారి కూడా వేయించారని తెలిపారు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే బాగుండదు గాని గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడండి నేను కూడా సహకరిస్తానని తెలిపారు నావల్ల గ్రామంలో అభివృద్ధిని గాని గత ప్రభుత్వాలు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి తుమ్మల నాగేశ్వర



రావు స్వర్ణకుమారి వెంకట వీరయ్య వారి ఆధ్వర్యంలో పార్టీ కోసం పని చేశానని గ్రామాభివృద్ధి కోసం ఎన్నో పనులు చేశారని తెలిపారు కొందరు ఇల్లు కట్టుకున్నారని సబ్ స్టేషన్ నిర్మించరాణి తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అంబాల వెంకటేశ్వర్లు వీరస్వామి వెంకటేశ్వర్లు మద్దినేని వీరభద్రయ్య మద్దినేని వెంకటేశ్వర్లు బుల్లి కొండ బిక్షం వీరబాబు లాలు బి నరసింహారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బాధ్యతలు పరిపూర్ణంగా నిర్వహిస్తా సంధి రెడ్డి

ఉదయగిరి మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: తెలుగుదేశం పార్టీఉమ్మడి ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ కు లీగల్ అడ్వైజర్ గా నియమించబడడం బాధ్యత పెంచిందని తనకు అప్పగించిన బాధ్యత పరిపూర్ణంగా నిర్వహిస్తానని న్యాయవాది సంధి రెడ్డి రామారావు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ కలిసి ఒకే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ విజయానికి తమ వంతు కృషి చేస్తామనిహామీ ఇచ్చారు. ఉదయగిరి నియోజకవర్గంలోతెలుగుదేశం పార్టీ గెలుపొందడం ఖాయమనిఅలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కార్యకర్తలకు



న్యాయపరమైన అవసరం ఏర్పడితే 94417 68202, ౦9177805824l2, లేదా 9849162421 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## మానవత్వానికి మరో పేరు కునూరు సాయి కుమార్ గౌడ్

**నిరుపేద కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జెల్ల అండాలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించారు. ఈ విషయం గ్రామంలో యువకుల చేత ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ కి సమాచారం అందజేయగా, విషయం తెలిసిన వెంటనే కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చి వెంటనే రూ.10000/- రూపా-యలు ఆర్థిక సహాయం ప్రకటించి, మానవత్వానికి మరో పేరుగా గ్రామంలో నిలిచారు. అతను అందుబాటులో లేని కారణంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దేపురి ఐలయ్య చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భర్త గోగు సత్తయ్య యాదవ్(జిఎస్), మాజీ సర్పంచ్ లు గంపల రామచంద్రారెడ్డి, రాపోలు బలరాం,



కూనూరు రాజు, కదారి దేవుడు, రచ్చ ఆనంద్, జెల్ల యాదగిరి, జెల్ల శ్రీనివాస్, కందగట్ల రాహుల్, జెల్ల రఘురాములు, కోడి పాండు, బోడ్డుపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఏసిఎస్ వైస్ చైర్మన్ ను సన్మానించిన మేకల మల్లిబాబు



ఖమ్మం వాస్తవ తెలంగాణ: కామేపల్లి పిఏసిఎస్ నూతన వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబుని అభినందించిన డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ కామేపల్లి పిఏసిఎస్ నూతన వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడిన కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబాబును ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఇటీవల కామేపల్లి పిఎసిఎస్ చైర్మన్ తీర్థాల చిదంబరావు మరియు వైస్ చైర్మన్ కాట్రాల రోశయ్య పై 11 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వలన వారిరువురిని తొలగించడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరిగి వైస్ చైర్మన్ గా మరియు తాత్కాలిక చైర్మన్ గా గుజ్జర్లపూడి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రైతులకు నిష్పక్షపాతంగా, రాజకీయ పక్షపాతం లేకుండా పారదర్శకతతో సేవలు చేయాలని, సూచించారు. దీనికి డిసిసిబి డైరెక్టర్ గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి మత్స్య సహకార సంఘ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ భానోత్ నరసింహనాయక్ పాల్గొన్నారు

## భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలి.



**-పిడిఎస్ యు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్. సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ అల్లి దేవేందర్ యాదవ్.**

చేవెళ్ల,వాస్తవ తెలంగాణ న్యూస్:భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలని పి.డి.ఎస్.యు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాజేష్, సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ దేవేందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రాజేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యూనివర్సిటీ విద్యార్థులకు ఆదర్శం కావాలని, కేంద్ర ప్రభుత్వం విద్యను మొత్తం కాషాయికరించే కుట్రలో భాగంగానే నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చారని, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో సిలబస్ లో స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తొలగించారని, అదేవిధంగా శాస్త్రీయంగా ఉన్నటువంటి పాఠ్యాంశాలను తొలగించి అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను పుస్తకాలలో చేరుస్తున్నారని అన్నారు. భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్ , కిరణ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ స్కూల్లో ఘనంగా హెూలీ వేడుకలను

ఆర్మూర్ మార్చ్ 23, వాస్తవ తెలంగాణ న్యూస్ :నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్ లో గల ఫ్యూచర్ లైన్ స్కూల్లో శనివారం హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడుతూ.. హెూలీ పండుగను ఒక్కరిని ఒక్కరు రంగులు చల్లు కోని హెూలీ పండుగను నిర్వహిస్తారు. హెూళి విశిష్టతను విద్యార్థులకు వివరిం చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు , నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకున్నారు. ఉపాధ్యాయినులు , , సుమలత, మంజుల, గౌతమి , సంధ్య రాణి పాల్గొన్నారు.



## నేటి యువతరం భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల బాటలో నడవాలి

**-ఎస్ఎఫ్ఐ**

ఆర్మూర్, మార్చ్ 23, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కాలేజీలో ఎస్ఎఫ్ఐ ఆర్మూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్. రాజ్ గురు. సుఖదేవుల. వర్ధంతి సెమినార్ నిర్వహించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు మాట్లాడుతూ.భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులు ముగ్గురు భారత విప్లవానికి నిలువుటద్దమని బ్రిటిష్ దుర్మార్గపు పాలనలో చిక్కుకున్న భారతదేశానికి విముక్తి కలిగించేలా దేశ ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని నింపి భారత స్వతంత్రోద్యమా పోరాటాలు చేస్తూ మన స్వతంత్రం మన చేతుల్లోనే ఉందని భావించిన ఆ ముగ్గురు బ్రిటిష్ అధికారులపై తిరగబడ్డారన్నారు. 1913 సంవత్సరంలో ఏప్రిల్ 13 న అమృత్సర్లోని. జలియన్ వాళ్ళబాగ్ పార్కులో జరిగిన మరణకాండను భగత్ సింగ్ చూసి 12 సంవత్సరాల వయసులోనే ఈ దేశం నుండి బ్రిటిష్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని నిర్ణయించుకున్నారు అని అన్నారు జలియన్ వాళ్ళ ఘటన స్థలానికి వెళ్లి ఏరులై పారుతున్న రక్తపు ముద్దలను కొపోద్రిక్తుడిగ చేసిందన్నారు 1928లో బ్రిటిష్ ప్రభుత్వం కార్మిక ఉద్యమాలను అణిచివేయడానికి పార్లమెంట్లో పరిశ్రామిక సంబంధాల బిల్లును నిషేధించాలని వీటికి వ్యతిరేకంగా పార్లమెంట్లో పొగ బాంబును వేసి ఎక్కడికి పారిపోకుండా కరపత్రాలు పంచుతూ ఇంకిలా జిందాబాద్ అనే నినాదాలు ఇస్తూ అక్కడే నిలుచును ఉన్నారు భగత్ సింగ్ బట్కేశ్వర్ దత్తు భగత్ సింగ్



టీం అరెస్ట్ అయ్యాక ఉరి తీయడానికి ఏడాది ముందు జైలు మిత్రులతో మాట్లాడుతూ వాళ్ళు నన్ను చంపేయవచ్చు కానీ నా భావాలను వారు అణచివేలేరని భగత్ సింగ్ జైల్లో కూడా సమస్యలపై పోరాటాలు చేశారన్నారు చివరికి 1931 మార్చ్ 23న భగత్ సింగ్. రాజుగురు. సుఖదేవ్. లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందన్నారు నేటి యువతరం భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల ఆశయాల కోసం దోపిడీ లేని సమాజం కోసం వీరి బాటలో నడవాలని దేశాన్ని రాజ్యాంగాన్ని మహిళల హక్కులపై విద్యా వైద్యంపై మరిన్ని పోరాటాలు చేయాలని భగత్ సింగ్ రాజగురు సుగుదేవుల చరిత్రని విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో పుస్తకాల్లో చేర్చాలని వారు ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో.. ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు జవహర్ సింగ్ నాయకులు అభిషేక్ అరవింద్

## అమరవీరులకు నివాళులర్పించిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు

ఖమ్మం వాస్తవ తెలంగాణ :ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు ఈ దేశం మీ త్యాగాల పునాధులమీద విరాజిల్లుతున్న సంగతి నా జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ నేషనల్ అధ్యక్షుడు వరుణ్ చౌదరి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సురేష్ నాయక్ మాట్లాడుతూ.1931 మార్చ్ 23 భారతదేశం




గుర్తుంచుకోనే రోజు.ముగ్గురు భగత్ సింగ్,శివరామరాజ్ గురు,సుఖ్ దేవ్ తప్పర్ అనే స్వతంత్ర సమరయోధులను బ్రిటిష్ వారు ఉరి తీసిన రోజు.త్యాగధనులు వీరులు అమరవీరులు మీ త్యాగం వృధాకాదు.స్వతంత్ర పోరాటంలో మీ ప్రాణాల సైతం దేశం కోసం అర్పించారు.ఏమిచ్చి తీర్చుకోగలం మీ రుణం.వీరులారా వందనం భారతావని ఎన్నడూ మరవదు.స్వతంత్ర సమరంలో ఎందరో పోరాటాలు చేసి ప్రాణాలను అర్పించారు.అలాంటి వారి మూలాన బ్రిటిష్ వారు గుండెలు అదిరి భయభ్రాంతులకు గురైన సంఘటనలు కోకొల్లలు జయహెూ వీరులారా! జోహార్! జోహార్ ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యువత అనేకమంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జీవిద్దాం

ఘర్షనలకు అవకాశం లేకుండా చేద్దాం

అధికారులు నిష్పక్షపాతంగా ధర్యాప్తు జరపాలి

జిల్లా బీఆర్ఎస్ నాయకులు మల్లీడి వెంకన్న విన్నపం

కూసుమంచి గ్రామంలో ప్రజలు ప్రశాంత వాతావరణం జీవించాలని, మనస్పర్థలు లేకుండా , చిన్న చిన్న వాటికే ఘర్షనలకు పాల్పడకుండా, ఏమైనా సమస్యలు ఉంటే శాంతి యుతంగా పరిష్కరించుకొందామని ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న విన్నవించారు..శనివారం చేగొమ్మ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలనుండి రాజకీయాలలో ఉన్నానని, రాజకీయాలలో అభిప్రాయ భేదాలు, విభిన్న పార్టీలు సహజంగా గ్రామాలలో ఉంటాయని అన్నారు.నేనే గ్రామంలో పీర్ల సావిడి ఆక్రమించుకొన్నట్లు, బస్టాండ్ కూలగొట్టినట్లు, స్మశాన వాటిక భూమిని కబ్జా చేసినట్లు,గ్రామ పంచాయితీ బోరును ఆక్రమించుకొని స్వంత వ్యవసాయానికి వాడుకొంటున్నట్లు నా ప్రత్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, అంతా అభూతకల్పనేనని,రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న బోగస్ ప్రచారమని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సమిష్టి నిర్ణయంతో చేగొమ్మ,ఎర్రగడ్డ రోడ్డు విస్తరణ వెడల్పు లో స్థానిక బస్టాండ్ ను తొలగించామన,,అదే విధంగా పీర్ల సావిడి కూడా ఆనాడు అందరి ఆమోదంతోనే తీసివేయటం జరిగిందని అన్నారు. అదే విధంగా చెరువులో దాదాపు పది, పదిహేను మంది రైతులు బోరు బావులు వేసుకొని, తమ వ్యవసాయ భూములకు వాడుకొంటున్నారని, దానిలో భాగంగా పక్కనే ఉన్న నేను కూడా బోరు వేయించి, నీటిని వాడుకొంటున్నానని చెపా-ఎరు. గ్రామ పంచాయితీ బోరు, మోటారు కాదని వివరించారు. స్మశాన వాటిక భూమి ఆక్రమించుకొన్నట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఈ విషయం పై గతంలోనే పిర్యాదులు చేయగా జిల్లా రెవిన్యూ అధికారులు వచ్చి సర్వే చేసి ప్రభుత్వం భూమి లేదని నిర్ధారణ చేయటంతోనే ఫెన్సింగ్ వేశానని అన్నారు. స్మశాన వాటిక భూముల గుండా పై రైతులు వెళ్లేందుకు దారి ఉండగా నేనే నా స్వంత భూమిలో రెండు గజాలు జరిపి పై రైతుల సమక్షంలో దారి ఏర్పాటు చేసుకొన్నామని అన్నారు. నా ఇంటి పక్కన ఉన్న స్థలంలో గోడ నిర్మించుకోగా అధికారులు నాకు నోటీసులు ఇవ్వకుండా,నన్ను పిలువ కుండా ఈ నెల 15,21 వ తేదీన రెండు లక్షల రూ. విలువ చేసే గోడను కూల్చుటం ఏమిటని ప్రశ్నించారు. నాపై వస్తున్న



ఆరోపణలపై భూమికి సంబంధించి ఇంటి స్థలం గోడకు సంబంధించి కోర్టు నుండి స్టేలు తెచ్చిన అవేమీ లెక్క చేయకుండా భూమి సర్వే చేయడం గోడగోల్చటం జరిగిందని నన్నే కాకుండా కోర్టు ధిక్కరణ పనులు కూడా చేస్తున్నారని అన్నారు .అదే విదంగా గ్రామస్థులు పదుల సంఖ్యలో గ్రామ చెరువులో వేసుకొన్నా,బోరు బావుల జోలికి వెళ్లకుండా కేవలం నన్ను ఒక్కడినే భాద్యులుగా భావించి, నా పై కక్ష కట్టి నా బోరు బావిలో మోటార్ , పైపులు తొలగించటం ఏమిటని, ఇది అన్యాయమని ప్రశ్నించారు. అదే విధంగా స్మశాన వాటిక భూమిని చాలా మంది ఆక్రమించుకొని అనేక ఇళ్లు నిర్మించుకొని అనేక సం. నుండి జీవిస్తున్నారని , కొద్ది మంది భూములు ఆక్రమించుకొని సేద్యం చేసుకుంటున్నారనిఅన్నారు. వారందరిని వదిలి వేసి రాజకీయ కక్షతో నా స్వంత భూమిలో ప్రభుత్వం భూమి ఉందని మాటి, మాటికీ బెధిరించడం ఏమిటని దుయ్యబట్టారు.చెర-ఎవులో మిషన్ కాకతీయ క్రింద చేగొమ్మ, ఎర్రగడ్డ రోడ్డుకు, కొద్ది మంది ఇండ్లలో అవసరాలకు మట్టిని (మొరం ) తరలించారని, వాటన్నింటిని మరిచిపోయి నన్ను ఒకడినే నిందించటం ఎంత వరకు సబబు అని అన్నారు. ఈ గ్రామంలో పూర్వనుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అనేక మంది నాయకులకు వాస్తవాలు తెలుసని,ఈ మధ్య కాలంలో అవకాశం వాదంతో చేరిన కొద్ది మంది కాంగ్రెస్ నాయకులు అతి ఉత్సాహం చూపి అధికారులను, పై స్థాయి నాయకులకు , ప్రజాప్రతినిధులకు వాస్తవాలను వక్రీకరించి, వారిని తప్పుదోవ పట్టించి,రాజకీయ ఘర్షణలు సృష్టించాలని, తద్వారా ప్రయోజనం పొందాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, వారు వాస్తవాలు తెలుకోవాలని విన్నవించారు. ఒక వేళ మీ విచారణలో నా పై ప్రత్యార్థులు చేస్తున్న ఆరోపణలు నిజమని నిరూపిస్తే నేను సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నానని,20 సం. నుండి ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని కలుషితం చేయవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో అంబాల వెంకటేశ్వర్లు, వీరస్వామి, సుడిగాలి రమేష్, మద్దినేని వీరభద్రయ్య, మద్దినేని వెంకటేశ్వర్లు, బొల్లికొండ బిక్షం, ఎ వీరబాబు, రాచకొండ ళాలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: దేశ స్వ సాయంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన పోరాట యోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల బలిదాన్ దివాస్ సందర్భంగా శనివారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన గొప్ప వ్యక్తులు అని, జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం వే-ుము మరణించి ఎర్రపులవనంలో ఉరి కంబాన్ని ఎగతాళి చేస్తాం అని ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చి స్ఫూర్తిని నింపారని అన్నారు. నేటి యు-వత వారి స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అఖిల్, రఘు, ఉమేష్, తదితరులు



పాల్గొన్నారు.

# తారా కళాశాలలో అమరవీరుల దినోత్సవం

సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా కేంద్రం తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. స్వాతంత్ర ఉద్యమంలో అతి చిన్నతనంలోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంతోషంగా ప్రాణాలను అర్పించిన భారతమాత ముద్దుబిడ్డలైన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లను 1931 మార్చి 23న లాహోర్ జైల్లో బ్రిటిష్ వారు ఉరి తీయడం జరిగిందని, వారి ఆశయాలను స్మరించుకుంటూ ఈ అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపినారు. లాలాలజపతిరాయ్ బ్రిటిష్ వారి లాఠీచార్జితో చనిపోయారు. దానికి కారణమైన బ్రిటిష్ అధికారి జేమ్స్ స్కాట్ పై దాడి చేయుటకు ఈ ముగ్గురు వీరులు ప్రయత్నించి పొరపాటున శాండర్సన్ అనే కానిస్టేబుల్ ని చంపి విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో స్వాతంత్ర పోరాటాన్ని నడిపారని వీరిని బ్రిటిష్ ప్రభుత-్వము ఉరి తీసినదని వీరిని స్మరించుకొనుటకు అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపి నారు. అనేకమంది ప్రాణాల ఫలితమే మనకు లభించిన స్వాతంత్రం అని, ఈ స్వాతంత్ర



ఫలాలను అనుభవిస్తూ స్వచ్ఛమైన కాలుష్యరహితమైన సమాజ నిర్మాణంలో యువత భాగమవుతూ, దేశాభివృద్ధికి సహకారాన్ని అందించాలని తెలిపినారు. దేశం కొరకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయని ఈ ముగ్గురు వీరులు నేటి యువతకు ఆదర్శమని, వీరి త్యాగాలను యువత గుర్తుంచుకొని నవ సమాజ నిర్మాణములో భాగం పరుచుకుంటూ ముందుకు సాగాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వెంకటేశం, ఎం ప్రవీణ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పద్మజ, డాక్టర్ సిద్దులు, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అభిజిత్, అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్నికల్లో ప్రచారం కు సిద్ధమైన తెలంగాణ బీసీవై పార్టీ కమిటీతో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సంసిద్ధంగా ఉన్న- బీసీవై పార్టీసంగారెడ్డి నియోజకవర్గము ఇన్చార్జిన్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: విజయవాడ, మంగళగిరి బీసీవై పార్టీ జాతీయ కార్యాలయంలో తెలంగాణ బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన ప్రముఖ నాయకులతో భేటీ అయిన జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ .ఇట్టి సమావేశంలో బీసీవై పార్టీసంగారెడ్డి నియోజకవర్గము ఇన్చార్జిన్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీవై పార్టీ జెండా ఎగరవేయడానికి,బీసీవై పార్టీని విస్తృతంగా బలోపేతం చేయడానికి,ప్రజల గుండెల్లో వెలుగులు నింపడానికి బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో అహర్నిశలు పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీవై పార్టీ జండా ఎగరవేస్తామని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తెలియడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బీసీవై పార్టీ కమిటి ప్రముఖ నాయకుల సమక్షంలో జాతీయ బీసీ వై పార్టీ కార్యాలయంలో తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన వివిధ నియోజకవర్గాల ప్రముఖ నాయకులు రాజు గౌడ్,సురేష్ యాదవ్, బుచ్చిరెడ్డి, ఎర్రారం దేవదాస్, ఎర్రగోల్ల జై కుమార్, సాయి కృష్ణ యాదవ్, యాదగిరి, పర్వత సురేష్, మరియు తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# సంకల్పయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రామగుండం మండలస్తాయి యువజన క్రీడొత్సవం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)భారత ప్రభుత్వ యువజన క్రీడా మంత్రిత్వ శాఖవారి నెహ్ర-ూయువకకేంద్రం పెద్దపల్లి వారి సహకారంతో సంకల్పయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రామగుండం మండలస్తాయి యువజన క్రీడొత్సవం అడ్డగుంటపల్లి శ్రీరామవిద్యానికేతన్ లో అమ్మాయిలకు, అబ్బాయిలకు కబడ్డీ, ఖో, ఖో, రన్నింగ్ షటిల్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథులచే శీల్డ్స్ అందజేయటం జరిగింది. అదే విదంగా రన్నర్స్ కు కూడా ఇవ్వటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎస్ ఆర్ వి ఎన్ విద్యాసంస్థ ఛైర్మెన్ శ్రీ యస్ వెంకటేశ్వరరావు గారు, విశిష్ట అతిథులుగా శ్రీ అందె సదానందం గారు, సాహితీవేత్త డాక్టర్ డి. లక్ష్మీనర్సయ్యగారు, స్పోర్ట్స్ పి. ఈ. టి. బి. తిరుపతి కాకతీయ కళాశాల, ఎస్ ఆర్ వి ఎన్ ప్రధనోపాధ్యాయు రాలు యస్, జ్యోతి మేడం గారు, పాల్గొన్నారు, ఈ కార్యక్రమము నకు ఎన్ వై పి రాష్ట్ర అధ్యక్షులు కె, యాదవరాజు అధ్యక్షత వహించారు, కుమారి సాయిశ్రీ సెక్రటరీ సంకల్ప యూత్ వెల్ఫేర్ స్వాగతోపన్యాసం తో కార్యక్రమం మొదలైంది. అదే విదంగా



స్వాతంత్రయ ఉద్యమంలో అసువులు భాసిన సర్దార్ భగత్సింగ్, రాజగురు, సుఖదేవుల 93వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేయటం జరిగింది, ఈ నాటి యువత దేశం పట్ల సేవానిరతి, దేశభక్తి కలిగి తల్లితండ్రులను, దేశాన్ని, గుర-ువులను పూజించి ఆ రోగ్యావంతమైన జీవనాన్ని, ఆటలద్వారా పొంది, అందరు ఒక గంట దేశం కోసం సమయం కేటాయించాలని సందేశం ఇచ్చారు.

# బిజెపి మహిళామోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో లబార్డి సంపర్క్ అభియాన్ గడప గడప ప్రచారం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శనివారం రోజు స్థానిక 39 వ డివిజన్ ప్రగతినగర్ నగర్ లో బిజెపి మహిళామోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో లబార్డి సంపర్క్ అభియాన్ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం జరిగింది ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు లబ్ది పొందిన లబ్ది దారులను కలుస్తూ భారత ప్రధాని నరేంద్రమోదీ పెదప్రజాల కోసం చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు వివరిస్తూ దేశంలోని పేదలు యువత రైతులు మహిళలు అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా 80కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ, 10కోట్లకు



పైగా ఉచిత %ఘా+% ఉచిత గ్యాస్ కనెక్షలు, 12కోట్ల మరుగు దొడ్ల నిర్మాణ చేపట్టారని రానున్న ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి నరేంద్రమోదీ ని మూడోవ సారి ప్రధాని గా చేసి భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా చేసేందుకు ప్రతి ఒక్క భారతీ-యులు కృషి చేయాలని మే13న జరుగనున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని లబ్ది దారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు రామస్వరూప, సుధాశ్రీ, ,అంజలి రమ అధిక సంఖ్యలో మహిళలు మరియు బీజేపీ నాయకురాలు పాల్గొన్నారు.

# పోషఖా విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

## ఐసీడిఎస్ అధికారి అంజమ్మ

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మహిళలు గర్భవతులు అందుబాటులో ఉండే పోషకవిలువలు గల ఆకు కూరలు,చిరుదన్యాలు, పండ్లు తీసుకోవాలని ఐసీడిఎస్ అధికారి అంజమ్మ అన్నారు. శనివారం రోజున తూప్రాన్ పట్టణ పరిధిలోని 5 వ వార్డు లోని అంగన్వాడి ,9వ సెంటర్ అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించిన పోషన్ పక్వాడా కార్యక్రమం ను నిర్వహించగా ఈ కార్యక్రమం లో ఐసీడిఎస్ అధికారి అంజమ్మ ముఖ్య అతిధిగా పాల్గొని పలు సూచనలు చేశారు.అనంతరం గర్భవతులకు సావ-ూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షర అబ్యాసం నిర్వహించారు.ఫ్రీ స్కూల్ పై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది ఏఎన్ఎం విజయ కుమారి , శ్యామల , ఆశ వర్కర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ ఉమారాణి , మండలం పరిధిలోని




అంగన్వాడి టీచర్లు గర్భవతులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: తూప్రాన్ పట్టణ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారీ ఎత్తున వేడుకలు మర్కుకు మండల కేంద్రంలో వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించిన తూప్రాన్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు హెూమన్న గారి జానకిరామ్ గౌడ్, వారి సందర్భంగా మాట్లాడుతూ రానున్నది మోడీ ప్రభుత్వమే అని దిమా వ్యక్తం చేస్తూ మెదక్ నుంచి ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుస్తున్నారని దిమ వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు కార్తీక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సంపత్ గౌడ్, సాయి వినయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు



# రాళ్లకత్వ మత్స్య సహకార సంఘం ఎన్నిక

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ మత్స సహకార సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. జిల్లా మత్స్య సహకార సంఘం అధికారి సమక్షంలో జరిగిన ఎన్నికలో ఒక్క ఓటుతో నర్సింలు సహకార సంఘం చైర్మన్ గా గెలుపొందారు. వైస్ చైర్మన్ గా బాలరాజ్, కార్యదర్శిగా కృష్ణ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా శ్రీనివాస్, రామస్వామి, శేఖర్, గోపాల్ యశోద పుణ్యమ్మ ఎన్నికయ్యారు. మత్స్య సహకార సంఘం అధికారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.



# పటాన్ చెరు పోలీస్ అవుట్ పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పటాన్ చెరు ట్రాఫిక్ అవుట్ పోస్టును శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎన్నికల సందర్భంగా చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అన్నివేళలా అందుబాటులో విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మల్లన్న స్వామి జాతర మహోత్సవం





**- ఘనంగా ఒగ్గు దప్పు చప్పులు పోతరాజు విన్యాసాలతో గంగకు వెళ్ళుట కార్యక్రమం**

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల మండలం బొంతపల్లి మల్లన్న స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉత్సవ విగ్రహాలను ఒగ్గు చప్పులతో పోతరాజు విన్యాసాల నడుమ గంగకు వెళ్ళుట ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహాలను గంగ వద్దకు తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయినవోలు ఒగ్గు శ్రీశైలం కళాబృందం, ఆలయ నిర్వాహకులు వీఎస్ ఎల్లయ్య, ముద్దంగుల ఎల్లయ్య, సోలక్ పల్లి రాములు, సుభాష్, శ్రీశైలం, భాస్కర్, శ్రావణ్ కుమార్, మహేష్, నరసింహ, లక్ష్మి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమితో కుంగిపోకుండా గెలుపుదిశగా పయనిద్దాం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:శనివారం మార్కండేయ కాలనీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమితో కుంగిపోకుండా గెలుపుదిశగా పయనిద్దామని, పార్లమెంట్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ సత్తా చాటుదామని బీ.ఆర్.ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ప్రజల తిరస్కరణకు గురై ఓడిపోలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మాయలో పడేసి గెలిచిందన్నారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని, రైతులకు ఎన్నోరకాల ప్రయోజనాలను చేకూర్చిందని అయినా ప్రజలు మరేదో కొత్తదనం కోరుకుని బీ.ఆర్.ఎస్ పార్టీని ఓడించారని, మూడు నెలల తర్వాత కొత్తదనం బూటకమని




తెలుసుకొని బీ.ఆర్.ఎస్ ఓడించి నందుకు ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కార్యకర్తలంతా శ్రమిస్తే పెద్దపల్లి పార్లమెంటు పై గులాబీ జెండా ఎగువేయవచ్చున్నారు.

# ఒక మారుమూల గ్రామం నుండి 9 దేశంలో దూసుకుపోతున్న వెస్టజ్ మార్కెటింగ్ బిజినెస్

**డి.యు.సి.డి డైరెక్టర్ పురుషోత్తం దాసు**
**డి.యు.సి.డి డైరెక్టర్ శ్రీనివాస్ వడ్డేమను**



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో జహీరాబాద్ పట్టణం పరిధిలో పద్మశాలి భవనంలో శనివారం వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ పై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ డి.యు.సి.డి డైరెక్టర్ పురుషోత్తం దాసు (16 లక్షలు ప్రతి నెల ఇన్కమ్) మరియు వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ డి.యు.సి.డి డైరెక్టర్ శ్రీనివాస్ వడ్డేమను (10 లక్షలు ప్రతి నెల ఇన్కమ్) పాల్గొని వెస్టీజ్ మార్కెటింగ్ ప్రొడక్ట్ పై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం డి.యు.సి.డి డైరెక్టర్ లు మాట్లాడుతూ...ఒక నిరుపేద కుటుంబం నుంచి ధనవంతుడు కావడానికి వెస్టీజ్ మార్కెటింగ్ వల్లనే సాధ్యం అని పేర్కొన్నారు.అనంతరం వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ డి.యు.సి.డి డైరెక్టర్ పురుషోత్తం దాసు మరియు వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ డి.యు.సి.డి డైరెక్టర్ శ్రీనివాస్ వడ్డేమను, విన్నింగ్ టీ ఆధ్వర్యంలో న్యాక్కల్ మండల పరిధిలోని గంగ్వార్ గ్రామానికి నారాయణ వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ ద్వారా కారు పాండ్ ద్వారా..... 16 లక్షలు గల కారు తీసుకోవడం జరిగిందని ప్రజలకు ఉపయోగపడే ఆర్గానిక్ ఉత్పత్తులు ఉండడం వలన ప్రజలకు అవగానాన్ని కలగాలని ఉద్దేశంతో జహీరాబాద్ నియోజకవర్గంలో వెస్టీజ్ మరియు విన్నింగ్ టీం ఆధ్వర్యంలో నారాయణ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుసిడి, గ్రౌండ్ డైరెక్టర్ లు, డైమండ్ డైరెక్టర్ లు, వెస్టీజ్ మార్కెటింగ్ మెంబర్ బృందం తదితరులు పాల్గొన్నారు

# కంట్రోల్ ఆఫ్ మాశిన్స్ అనే అంశం పై వర్క్‌షాప్

సుధీనం రిపోర్టర్ మల్కాజిగిరి :ఎం ఎల్ ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ %ద% ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో లర్నింగ్ అల్గరితమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మాశిన్స్ అనే అంశం పై వర్క్‌షాప్ నిర్వహించబడింది, వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌లు . జోషి మనోహర్ డిపార్ట్‌మెంట్స్ మరియు రాహెల్ ఆన్ జాన్సన్. , ప్రెసిడెన్సీ యూనివర్సిటీ, బెంగుళూరు నుండి రీసెర్చ్ అసోసియేట్. తెలంగాణలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి పాల్గొనేవారు ఈ వర్క్‌షాప్‌కు హాజ-రయ్యారు మరియు ఎలక్ట్రికల్ మెషీన్ల వేగాన్ని నియంత్రించడానికి పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఎలా వర్తింపజేయాలో నేర్చుకున్నారు. కళాశాల ఛైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైనారు..



వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. దిలీప్ కుమార్, ప్రొఫెసర్ ఎ. సుధాకర్, విభాగాధిపతి, ఇఇఇ డిపార్ట్‌మెంట్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పోతాన్ పల్లి (%=%) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నీరుడి సాయిలు సంగారెడ్డి లోని వెల్ నెస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడుతూ....మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ కృష్ణ, జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్, నాయకులు శంకర్, సాయి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, భూమ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉ



# 26వ తారీకు ఖేడ్ లో దివ్యాంగుల బస్సు పాస్ మేళా

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆర్టీసీ కార్యాలయంలో శనివారం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ.... ఖేడ్ ప్రాంతీయ దివ్యాంగుల బస్సు పాస్ మేళ ఈ నెల 26వ తారీకు మంగళ పేట్ బస్టాండ్ నందు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపారు.తప్పకుండా సదరం సర్టిఫికెట్ ఆధార్ కార్డు జిరాక్స్ ఒక ఫోటో 50 రూపాయలు తీసుకొని మంగళ పేట్ బస్టాండ్ కు రాగలరు. ఒకవేళ ఎవరైనా అందుబాటులో లేకపోతే ఎవరితోనైనా పంపించగలరు.ఏదైనా వివరములకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9441071134..9866762123.ను సంప్రదించగలరు అని ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు, ఆర్టీసీ బృందం తదితరులు పాల్గొన్నారు

# నూతన ఏపిపి సుభాష్ రాథోడ్ కు ఘన సన్మానం



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్ న్యాయశాఖ విభాగంలో సూర్యాపేట కోర్టులో జహీరాబాద్ నివాసి అయిన సుభాష్ రాథోడ్ ఏపిపిగా విధులు నిర్వహిస్తూ గత వారం క్రితం స్థానిక జహీరాబాద్ కోర్టులో ఏపీపిగా నియమకమైన విషయం తెలిసిందే. శనివారం నాడు సంగారెడ్డి జిల్లా ఏఐబీఎస్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గొట్టిగర్ పల్లి భూమన్న వ్యక్తిగత కార్యాలయంలో స్థానిక కోర్టులో నూతన ప్రభుత్వ ఏపిపిగా నియమకమైన సుభాష్ రాథోడ్ ని పూలమాల శాలువకప్పి శ్రీనివాస్ నాయక్, భూమన్న మిఠాయి తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ స్థానిక గిరిజన ముద్దుబిడ్డ జహీరాబాద్ కోర్టులో ఏపిపిగా నియామకం అవ్వడం మన జహీరాబాద్ ప్రాంత గిరిజనులకు గర్వకారణం అని, ప్రజలకు సమయానికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తే చిరకాలం గుర్తుంచుకొంటరని, ఇంత తక్కువ వయస్సులో ఇంత పెద్ద హోదా రావడం మన ప్రాంతానికే గర్వకారణం, రాబోయే రోజుల్లో మంచిగా సేవలు అందించి సమర్థవంతంగా బాధ్యతను చేపడుతూ హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయవాదిగా సేవలు అందించాలని శ్రీనివాస్ నాయక్ బృందం ఆకాంక్షించింది. స్థానిక కోర్టులో ప్రభుత్వ ఏపిపిగా పని చేస్తున్న శ్రీపాల్ రెడ్డి సూర్యాపేట కోర్టు ఏపిపిగా బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో మాజీ సీనియర్ కౌన్సిలర్ మోతీరం రాథోడ్, సీనియర్ నాయకులు గొట్టిగర్ పల్లి భూమన్న, శ్రీనివాస్ నాయక్, వాసు నాయక్, రఘునాథ్ రాథోడ్, మాజి ఆర్మీ అధికారి రాంసింగ్ హెూతి కె, ఉపాధ్యాయులు జాషువా స్టడీ సర్కిల్ అధ్యక్షుడు దన్నూర్ శ్రీనివాస్, గొట్టిగర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింలు ముదిరాజ్, గ్రామ ఐకేపీ సిఏ పండరీ, సీనియర్ నాయకులు, చెరువు ఛైర్మన్ ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ లో ఘనంగా టీపీసీసీ సభ్యుని జన్మదిన వేడుకలు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ స్వగృహంలో శనివారం ఖేడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు ఖేడ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కే శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఖేఢ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:- సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో శుక్రవారం మంగళ పేట్ ఆర్టీసీ బస్టాండ్ లో మైత్రి హాస్పిటల్ మరియు కిద్వానీ హాస్పిటల్ సౌజన్యంతో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మరియు ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య,కిద్వానీ హాస్పిటల్ ఎండి మేడం చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ....ఈ చలివేంద్రాన్ని ఖేడ్ ఆర్టీసీ ప్రయాణికులతో పాటు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయి హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్ , ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు పాండు. అర్జున్ ఆర్టీసీ కౌంటర్ సాయిలు. సంగయ్య స్వామి ఆసుపత్రి బృందం ఆర్టీసీ బృందం తదితరులు పాల్గొన్నారు.




# ఉజ్వల భవిష్యత్తును ఆలోచించే సంక్షేమ పథకాలు

**మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి.**
**విద్యతోనే ఉన్నతస్థాయికి**
**హైలెవల్ కెనాల్ పూర్తితో ప్రతి ఎకరాకు సాగునీరు.**
**కృష్ణాపురం, బెడుసుపల్లిలో రచ్చబండ నిర్వహించిన మాజీ ఎంపీ మేకపాటి.**



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రాష్ట్రంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలను రూపొందించి అందించిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అలాంటి మరిన్ని పథకాలను తీసుకొచ్చారని, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తును ఆలోచించే ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను రూపొందించారని, రానున్న ఎన్నికల్లో ప్రజలంతా మళ్లీ ఆయనను ఆశీర్వదించాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు.శనివారం మర్రిపాడు మండలం కృష్ణాపురం, బెడుసుపల్లి గ్రామాలలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలను సంక్షేమ పథకాల అందుతున్న తీరును, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాలనే లక్ష్యంతో గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని, ప్రస్తుతం ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాటన్నింటిని పూర్తి చేసుకుంటూ వస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా మన ప్రాంతానికి ఎంతో ఉపయోగపడే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని, రానున్న రోజుల్లో దీని ద్వారా మన జిల్లాకు సాగునీరు అందుతుందని, అదే విధంగా ఉదయగిరి, ఆత్మకూరు మెట్ట నియోజకవర్గాల కోసం హైలెవల్ కెనాల్ నిర్మాణం కూడా జగన్ మోహన్ రెడ్డి అతి త్వరగా పూర్తి చేస్తారని, దీని ద్వారా మెట్ట నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చరని, నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్థాయికి అప్ గ్రేడ్ చేసిన ఆయన విద్యార్థుల చదువులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మెట్ట ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం తమ కుటుంబం నవోదయ పాఠశాల, డిగ్రీ కళాశాలతో పాటు ఉదయగిరిలో మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయశాయ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, చదువుతోనే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చునని అన్నారు. మన ప్రాంత విద్యార్థులు ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరూ గుర్తుంచుకునే విధంగా ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు తమ ప్రభుత్వంలో ప్రజలు గుర్తుంచుకోదగ్గ ఒక్క సంక్షేమ పథకమైనా గుర్తుందా అని ప్రశ్నించారు. అధికారం కోసమే పొత్తులు పెట్టుకుని వస్తున్నారని, ఇలాంటి పొత్తులను ప్రజలు నమ్మవద్దని అన్నారు.



వైఎస్సార్‌సీపీ తరపున నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆయన మన ప్రాంతానికి పార్లమెంట్ అభ్యర్థిగా రావడం శుభ పరిణామమని, ఆయనతో పాటు ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డి పోటీ చేస్తున్నారని, వీరికి మీ సహకారం అందిస్తే రానున్న రోజుల్లో మన జిల్లాకు, మన నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :భగత్ సింగ్ స్ఫూర్తితో సమస్యలపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ యస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా బీసీ హాస్టల్లో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. భగత్ సింగ్ గొప్ప విప్లవకారుడు మాత్రమే కాదు, గొప్ప అధ్యయనశీలి అని కొనియాడారు, 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని వదిలేశాడన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, స్పందన,అంజలి,స్వాతి, కావ్య మాధవి, శీరీష , కల్పన రాధిక భాగ్యలక్ష్మి మానస, పూజ మమత అనూష లావణ్య తదితరులు పాల్గొన్నారు.




# మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటమే భగత్ సింగ్ కు ఇచ్చే నిజమైన నివాళి




కూసుమంచి వాస్తవ తెలంగాణ :మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటమే భగత్ సింగ్ ఇచ్చే నిజమైన నివాళి ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కార్యదర్శి గౌర్రెపాటి రమేష్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ ల 93 వర్ధంతి సభ తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గౌర్రెపాటి రమేష్ ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతు హిందూ మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్యం కోసం ప్రజలందరూ సమనత్వాపు జీవితం జీవించాలని బ్రిటీష్ వలస పాలనకు వ్యేతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్, లు అన్నారు. ఉరికొయ్యలను ముద్దాడి ఈ దేశ యువతరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. వారి స్ఫూర్తి ఈ దేశానికి అవసరం అని అన్నారు. హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు కార్పొరేటర్లు కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్,93 వ వర్ధంతి వారోత్సవాలను జరపుకోవడం అత్యంత ప్రధానమైంది అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీకి ఫాసిస్టు నరేంద్ర మోడికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆలేరు డివిజన్ నాయకుడు గౌర్రె పాటలు వీరస్వామి ప్రగతిశీల యువజన సంఘం నాయకులు వంగూరి రవి, గౌర్రెపాటి భగత్ సింగ్, రమణ, వీరబాబు,శ్రీకాంత్, యాకయ్య, రాంబాబు, వీరయ్య, అశోక్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028